ప్రజాశక్తి

బుధవారం 2 జులై 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

భూ యజమానుల తర్జనభర్జన

పాత ప్యాకేజితో మలివిడత భూ సమీకరణ - ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర రాజధాని అమరావతిలో రెండో విడత భూ సమీకరణ పథకం -2025కి ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలతో నోటిఫికేషన్ విడుదల చేశారు. మునిసిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు. 2015లో రాజధాని అమరావతిలో ప్రారంభమైన భూ సమీకరణలో భూములిచ్చిన రైతులకు ఇచ్చిన ప్యాకేజిని మలి విడతలో కూడా అమలు చేయనున్నారు. రాజధాని నిర్మాణంలో భాగంగా భూములు ఇచ్చే రైతులకు ఒనగూరు ప్రయోజనాలు వివరిస్తూ ఈ నోటికేషన్ విడుదల చేశారు. 2015లో మొదటి విడత భూములు అప్పగించిన రైతులకు అందించిన ప్యాకేజీని రెండో విడతలోకూడా కొనసాగించారు.



అయితే అప్పటి భూముల ధరలకు ప్రస్తుత భూముల ధరలకు భారీ వ్యత్యాసాలు ఉన్నాయని రైతులు వాదిస్తున్నారు. 2015లో రాజధానిలోని 29 గ్రామాల్లో భూముల ధరలు అతి తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు రాజధాని పరిసర గ్రామాలు, మండలాల్లో భారీగా ధరలు పెరిగాయని రైతులు చెబుతున్నారు. అందువల్ల ప్యాకేజి పెంచితేనే భూములు ఇస్తామని రైతులు అధికారుల వద్ద వ్యాఖ్యానాలు చేస్తున్నారు. 2015లో మెట్ట భూములకు ఏడాదికి కౌలు ఎకరాకు రూ.30 వేలు,మాగాణి భూములకు రూ.50 వేలు కేటాయించారు. ఈసారి కూడా కౌలు యథాతథంగా కొనసాగించారు. ఏడాదికి 10 శాతం పెంచుతారు. సొంత పట్టాకలిగిన మెట్ట, మాగాణి భూములకు ఎకరానికి నివాసయోగ్యమైన భూమి వెయ్యిగజాలు రిటర్నబుల్ ప్యాకేజిలో కేటాయిస్తారు. వాణిజ్యపరమైన ప్లాట్లకు సంబంధించి మెట్టభూములకు 250 ఎకరాలు, మాగాణి భూములకు 450 గజాలు కేటాయిస్తారు. అసైన్డు భూములకు సంబంధించి ఒకటి నుంచి రెండు కేటగిరిల వరకు సాధారణ పట్టాభూములకు అందించే ప్యాకేజిని అందిస్తారు. మూడు, నాలుగో కేటగిరి నుంచి మెట్ట, మాగాణి భూములకు రిటర్నబుల్ ప్లాట్లు నివాసం 800 గజాలు కేటాయిస్తారు. వాణిజ్యపరంగా మెట్టకు 100 గజాలు, మాగాణికి 200 గజాలు తిరిగిస్తారు. ల్యాండ్ పూలింగ్ పథకంలో న్యాయపరమైన ఉన్న కేసుల్లో ఉన్న భూములను మినహాయిస్తారు. వ్యవసాయ సంబంధిత పనుల ద్వారా ఆదాయాన్ని కోల్పోయిన భూమిలేని పేద కుటుంబాలందరికీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలానికి ప్రతి కుటుంబానికి నెలకు రూ.5000 పింఛనుఅందిస్తారు.

రాజధాని ప్రాంతంలో ▶ 2లో



పొగాకు కొనుగోలు కేంద్రాల కోసం రాస్తారోకో

ప్రజాశక్తి-పెదనందిపాడు

పొగాకు కొనుగోలు కేంద్రాలను పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రైతుసంఘం ఆధ్వర్యంలో మంగళవారం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో చేశారు. పాత మద్రాసు రోడ్డు మీద సుమారు గంటన్నర పాటు రైతులు బైఠాయించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ మాట్లాడుతూ నాలుగు నెలలుగా పొగాకు చేతికి వచ్చిన అమ్ముకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతు సంఘాల ఆందోళన ఫలితంగా గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా సుమారుగా 11 వేల ఎకరాలు సాగుచేసిన పెదనందిపాడు, కాకుమాను ప్రాంతాలలో పొగాకు కొనుగోలు కేంద్రాలను ఇప్పటివరకు పెట్టకపోవటం దారుణం అన్నారు. కాకుమాను మండలం బికె పాలెంలో బాపట్ల జిల్లాకు సంబంధించిన కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం, అక్కడ కేవలం బాపట్ల జిల్లాకు సంబంధించిన రైతుల పొగాకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, గుంటూరు జిల్లా రైతులకు అవకాశం లేదని, ఇదేదో వ్యాపారస్తులకు అనుకూలంగా పెట్టినట్లు అనుమానం ఉందని అన్నారు. పొగాకు పండిన ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలు పెట్టకుండా, 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెదకాకాని, 40 కిలోమీటర్ల ▶ 2లో

జంట హత్యల కేసులో మరో ట్విస్ట్

- మేలో మరో మహిళను హత్య చేసిన నిందితులు
- పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వెలికి తీసిన పోలీసులు

2లో

సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెలోకి

2లో



గుంటూరులో డాక్టర్స్ డే ప్రత్యే అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి తదితరులు



సత్తెనపల్లిలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

వైద్యుల సేవలు వెలకట్టలేనివి

ప్రజాశక్తి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరంలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి, ప్రజలకు వైద్యం అందిస్తున్న వైద్యుల సేవలు వెలకట్టలేనివి అని, ప్రతి ఒక్కరూ వైద్యుల కృషిని గుర్తుంచుకోవాలని వక్తలు పేర్కొన్నారు. ప్రజాశక్తి తెలుగు దినపత్రిక ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పట్టాభిపురంలోని మోరియా స్కూల్లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యులకు వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరు వైద్యుల సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజాశక్తి కృషిని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే వివిధ విభాగాలకు సంబంధించిన వైద్య పరీక్షలను పరిశీలించి, వైద్యులతో, ప్రజలతో మాట్లాడారు.ఎమ్మెల్యేకు వైద్యులు కంటి వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి జిల్లా కన్వీనర్ బి.సుధాకిరణ్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రజాశక్తి వైద్యుల దినోత్సవ ప్రత్యేక సంచికను గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ప్రముఖ వైద్యుల చేతులమీదుగా ఆవిష్కరించారు. సభలో డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో ▶ 2లో



వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి - సత్తెనపల్లి

పేదలకు ఉచిత వైద్యం అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ప్రజాశక్తి దినపత్రిక, పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మందుల విభాగాన్ని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఘనోరే ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు ప్రజాశక్తి గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జి చుక్క శంకర్రావు అధ్యక్షత వహించారు. తొలుత డాక్టర్ బిసి రాయ్, పుచ్చలపల్లి సుందరయ్య, కొరటాల సత్యనారాయణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజాశక్తి ప్రచురించిన డాక్టర్స్ డే ప్రత్యేక అనుబంధాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆవిష్కరించి మాట్లాడారు. వైద్యం చాలా ఖరీదైనదిగా మారిన ప్రస్తుత పరిస్థితులలో ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోలేని నిరుపేదలు అనేకమంది ఉన్నారని, అటువంటి వారికి ప్రజాశక్తి ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. జెసి సూరజ్ ధనుంజయ్ మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య సేవలు అందించడం కంటే డాక్టర్స్ డే వేడుక మరొకటి ఉండదని అన్నారు. భవిష్యత్తులో ప్రజాశక్తి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏవైనా నిర్వహించ తలపెడితే తాను ప్రభుత్వపరంగా తగిన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ పొట్టి సూర్యప్రకాశరావు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన పుచ్చలపల్లి సుందరయ్య పేరుతో నిర్మించిన ఈ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆయన ఆశయాలకు అనుగుణంగా పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఉచిత న్యాయ సేవా కేంద్రం.ఉచిత మజ్జిగ ▶ 2లో

పొగాకు కొనుగోలు కేంద్రాల కోసం రాస్తారోకో

(మొదటిపేజీ తరువాయి)

దూరంలో ఉన్న గుంటూరు తీసుకురమ్మని రైతులకు మెసేజ్లు పంపిస్తున్నారని తెలిపారు. దీనివలన రైతులకు అదనంగా రవాణా ఖర్చులు తోపాటు, తక్కువ రేటు వేయటం, తిరస్కరించిన సరుకును వెనక్కి తీసుకురావడం సాధ్యం కాదన్నారు. ఇలాంటి ఇబ్బందికర పరిస్థితులలో పొగాకు నాణ్యత లేక, కొనుగోలుకు నోచుకునే అవకాశం ఉండదు అన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం పట్ల రైతులు తీవ్ర అసహనంతో ఉన్నారని తెలిపారు. ఈ రాస్తారోకో విఫలం చేయడానికి పోలీసులు ప్రయత్నించారు. అయితే రైతులు రోడ్డుమీద కూర్చొని, అవసరమైతే అరెస్టులు చేసుకోమని తెగేసి చెప్పడంతో పోలీసులు ఏమి చేయలేకపోయారు. ఎస్సై మధుపవన్ కలగజేసుకొని తహశీల్దార్ ద్వారా మార్క్ఫెడ్ డిఎం నరసింహారెడ్డితో నాయకుల్ని మాట్లాడించారు. 7వ తేదీలోపు పెదనందిపాడు, కాకుమానులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీతో ఆందోళన విరమించారు. హామీని నేరవేర్చకుంటే మళ్లీ పెద్దఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని అజయ్కుమార్ స్పష్టం చేశారు. రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, నాయకులు దొప్పలపూడి రమేష్బాబు, బండి శంకరయ్య, కన్నెగంటి చంద్రారావు, మదమంచి అప్పారావు మాట్లాడుతూ పొగాకు చివరి కాడ మిగలకుండా కొనుగోలు చేయాలన్నారు. రాస్తారోకో దగ్గరకు మండల వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం వచ్చి తన ద్వారా కూడా పై అధికారులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. రాస్తారోకోలో నల్లమోతు రాజేంద్ర, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు, కాపు వెంకట సుబ్బారావు, శాఖమూరి రంగనాయకులు, కొల్లా వెంకయ్య చౌదరి, కొమ్మలపాటి శ్రీనివాసరావు, షేక్ బషీర్, గుంటుపల్లి వెంకటేశ్వర్లు, మండవ సింగయ్య, రాజుపాలెం కోటయ్య, పెద పోలయ్య, చెరుకు శ్రీను, కొమ్మినేని శ్రీనివాసరావు, చాగంటి రమేష్ పాల్గొన్నారు.

భూ యజమానుల తర్జనభర్జన

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధి పథకాలు లేదా ల్యాండ్ పూలింగ్ పథకాలు చేపట్టినప్పుడల్లా, పైన పేర్కొన్న పరిహార పథకం ఆ కొత్త ప్రాంతాలకు కూడా వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వం, అథారిటీకి అనుకూలంగా యజమాని, రైతు భూమిని అప్పగించడం అనేది సరెండర్ ఫారంపై సంతకం చేయడం ద్వారా జరుగుతుంది. అటువంటి సంతకం చేసినప్పుడు, సిఆర్డిఎ అథారిటీకి అనుకూలంగా బదిలీ చేయబడుతుంది, ఈ సరెండర్ ఫారమ్కు ఎటువంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సిన అవసరం లేదు. వ్యవసాయ కార్యకలాపాలను నిర్వహిస్తున్న రైతులు మరియు పట్టాదార్ పాస్ బుక్ టైటిల్ డీడ్ కలిగి ఉన్న రైతులు పంట స్వభావంతో సంబంధం లేకుండా ఒక సారి వ్యవసాయ రుణ మాఫీకి అర్హులు అవుతారు. సంబంధిత భూమిపై ఉన్న రుణంలో గరిష్టంగా రూ.లక్షా 50 వేలు ప్రభుత్వం బ్యాంకులకు చెల్లిస్తుంది. తద్వారా రుణ మాఫి అమలు చేస్తారు. గృహరహితులకు, అభివృద్ధి సమయంలో గృహాలను కోల్పోయిన వారికి గృహాలను అందిస్తారు. భూములు ఇచ్చిన రైతుల కుటుంబాల్లోని పిల్లలకు ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. వృద్ధులు, నిరుపేదలకు గృహాల సేవలు అందిస్తారు. అన్నా క్యాంటీన్ల నుండి సబ్సిడీ ఆహారం అందుతుంది. నివాసితులకు చెందిన ట్రాక్టర్లు, ఇతర నిర్మాణ సంబంధిత యంత్రాలను ప్రభుత్వం/అథారిటీ తీసుకునే అభివృద్ధి కార్యకలాపాల్లో ఉపయోగిస్తారు. ప్రైవేట్ భూములలో టేకు చెట్లను కత్తిరించడానికి మరియు విక్రయించడానికి అటవీ శాఖ ద్వారా యాజమాన్యం మరియు రవాణా అనుమతిని జారీ చేస్తారు. ఏదైనా ఫీజు చెల్లింపు నుండి రైతులు/యజమానులకు మినహాయింపు ఇస్తారు. చట్టంలోని సెక్షన్ 56 కింద ల్యాండ్ పూలింగ్ పథకం యొక్క ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేయబడిన తరువాత రైతులు తమ పొలాల్లో నిలబడి ఉన్న పంట ఉత్పత్తులను తీసుకోవచ్చు. ల్యాండ్ పూలింగ్ పథకం అమలు ప్రక్రియలో అభివృద్ధి కార్యకలాపాలకు బదులుగా భూ యజమానులు, ఇతర బాధిత కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలు/నష్టాలను పరిష్కరించడానికి ప్రభుత్వం మార్గదర్శకాలను తీసుకురావాలి. మార్గదర్శకాలలో గ్రామ కాంటం కాకుండా ఇతర ప్రాంతాలలో నిర్మాణాలకు ఇచ్చే పరిహారంతో పాటు స్టాండింగ్ పంటలకు కూడా వార్షిక పంటలకు పరిహారం ఇస్తారు. పునర్వ్యవస్థీకరించబడిన ప్లాట్లు, భూములను అభివృద్ధి ఒప్పందం ప్రకారం పరిహారం, సదుపాయాలు అందిస్తారు.

వైద్యుల సేవలు వెలకట్టలేనివి

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన వైద్య సేవలను ప్రజల వినియోగించుకోవాలని కోరారు. వైద్య రంగంలో వస్తున్న తరుణంలో ప్రభుత్వం జిజిహెచ్పై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. వాతావరణ కాలుష్యం, ఆధునిక ఆహార అలవాట్ల వల్ల కేన్సర్, గుండె జబ్బులు పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో ఆయా వ్యాధులకు కూడా జిజిహెచ్లో నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజాశక్తి కృషిని అభినందిస్తూ సామాన్య ప్రజలతో కలిసి నడిచే పత్రిక అని కొనియాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం సరిగా అందదు అనే ఒకప్పటి అపోహలు విడనాడి ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కేస్ లక్ష్మణరావు మాట్లాడుతూ మానవ జీవితంలో వైద్యం చాలా ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పారు. చిన్నచిన్న జబ్బులతో బాధపడుతున్న వారితోపాటు, చనిపోతున్న వారిని సైతం బ్రతికిస్తున్న వైద్యుల సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు.బెంగాల్ మాజీ ముఖ్యమంత్రిగా, వైద్యుడిగా గొప్పసేవలు అందించిన బిదాన్ చంద్రరాయ్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ వైద్యులు దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు. వైద్యం, ఆరోగ్యం మానవ జీవితంలో ముఖ్యమైన అంశమని చెప్పారు. విద్య, వైద్య సేవలు ప్రభుత్వ నిర్వహణలో ఉంటేనే ప్రజలకు మేలు జరగుతుందని చెప్పారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.సుందరాచారి మాట్లాడుతూ డాక్టర్ సుందర చారి మాట్లాడుతూ వైద్య వత్తి అత్యంత గౌరవప్రదమైందని, వైద్యులు నిద్రాహారాలు మాని ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని అన్నారు. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.విజయ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరిలో ఏదో ఆనారోగ్య వస్తుందన్నారు. ముఖ్యంగా పార్కిన్ సన్స్ కేసులు పెరగటం ఆందోళనకరంగా ఉందన్నారు. అనారోగ్య సమస్యలు దరిచేరకుండా అవగాహన కార్యక్రమాలు అవసరమని, అటువంటి కృషి చేస్తున్నందుకు ప్రజాశక్తిని ఆమె అభినందించారు. జిజిహెచ్ న్యూరాలజి విభాగం హెచ్ఒడి డాక్టర్ యు.అరుణకుమారి మాట్లాడుతూ మంచి ఆహార అలవాట్లు, పరిసరాల పరిశుభ్రత పాటించటం ద్వారా చాలా వరకూ జబ్బులకు దూరంగా ఉండొచ్చన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచించారు. ఆర్క హాస్పిటల్ కన్సల్టెంట్ రేడియో ఆంకాలజిస్ట్ డాక్టర్ రాజునాయుడు మాట్లాడుతూ ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, రోగం రాకుండానే చూసుకోవటం మంచిదన్నారు. ఇల్లే మొదటి వైద్యశాల అని అన్నారు. ఏదైనా అనారోగ్యం వచ్చినా వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. ప్రజాశక్తి కన్వీనర్ బి.సుధాకిరణ్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో వైద్యుల అసమాన ధైర్యసాహలతో ప్రజల ప్రాణాలను రక్షించిన వైద్యసేవలను ప్రత్యక్షంగా చూశామన్నారు. వైద్యుల సేవలను గుర్తుంచుకోవాలనే ఉద్దేశంతో ప్రజాశక్తి ప్రతి ఏటా వైద్యుల దినోత్సవం, వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రజరోగ్య వేదిక గౌరవధ్యక్షులు డా.కెవిఎస్ సాయి ప్రసాద్, గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, మోరియా స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్న, ప్రజాశక్తి సిటీ ఇన్చార్జి సుధీర్ పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి అన్యూహ్య స్పందన

ప్రజాశక్తి ఆధ్వర్యంలో వివిధ ఆసుపత్రల యాజమాన్యాల సహకారంతో వైద్యశిబిరం నిర్వహించారు. దాదాపు 300 మందికిపైగా ప్రజలు వైద్య పరీక్షలకు హాజరయ్యారు. వారికి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు ఉచితంగా అందచేశారు. జనరల్ మెడిసిన్ విభాగంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్ నుండి డాక్టర్ గీత, మెడిక్స్ ఐకేర్ హాస్పిటల్ నుండి డాక్టర్ శ్రీగీత కంటి వైద్యసేవలు అందించారు.ప్రజారోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కెవిఎస్ సాయిప్రసాద్, బ్లూమ్స్ హాస్పిటల్ నుండి డాక్టర్ వై.మణికిరణ్రెడ్డి పిల్లలకు సంబంధిత వైద్యసేవలు అందించారు. డాక్టర్ కుడారి ప్రదీప్ ఇఎన్టి వైద్యసేవలు, విజయశ్రీ హాస్పిటల్ నుండి డాక్టర్ ఎన్వి పద్మిని స్త్రీల సంబంధిత పరీక్షలు, సిబార్ కాలేజి నుండి పి.రాజేఖర్, వైద్యబృందం దంత వైద్యసేవలు, శ్రావణి హాస్పిటల్ నుండి డాక్టర్ రాజీవ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో సేవలు అందించారు. కొనాక్ డయోగ్నోస్టిక్స్ నుండి రక్త పరీక్షలు చేశారు. గుంటూరు డ్రగ్ అసోసియేషన్ సెక్రెటరీ చంద్రశేఖర్ బృందం, అలాగే 7హిల్స్ ఫార్మసీ తరపున ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లలిత హాస్పిటల్ నుండి కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి కుమార్ గుండె సంబంధిత వైద్య పరీక్షలు చేశారు. చలివేంద్రం, కరోన కాలంలో ఉచిత ఐసోలేషన్ సెంటర్ వంటివి దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజాశక్తి మేనేజర్ జి.శివరామకృష్ణ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి, ప్రజాశక్తి వైద్యరంగ ప్రత్యేక సంచిక ఆవిష్కరణకు హాజరైన వారికి, వైద్యులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వైద్యులను ఘనంగా సత్కరించారు. శిబిరంలో దూళ్ళిపాళ్ళ ఎల్వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, గుంటూరు రమేష్ ఆసుపత్రి, సత్తెనపల్లి సాయికృష్ణ ఆసుపత్రి వారు, శ్రీవిద్య ఆసుపత్రి, యగ్రాస్ దంత వైద్యశాల, డాక్టర్ ఎస్ రఘునాథ్ దంత వైద్యం నిపుణులు నరసరావుపేట వైద్యులు, సిబ్బంది వైద్య పరీక్షలు చేసి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆర్డిఓ ఆర్డీవో రమాకాంత్రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, పముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య, టిడిపి నాయకులు దరువూరి నాగేశ్వరరావు, చౌటా శ్రీనివాసరావు, కోమటినేని శ్రీనివాసరావు, బత్తుల ఆదినారాయణ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, సిఐటియు పల్నాడు జిల్లా నాయకులు గుంటూరు విజయకుమార్ పాల్గొన్నారు. ప్రజాశక్తి దినపత్రిక, పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం సిబ్బంది నీరుకొండ కృష్ణ, సాగర్, ఆంజనేయులు, నాగేశ్వరరావు బుజ్జిబాబు, ఉమశ్రీ, రాజ్ కుమార్, మహేష్, హరిపోతు రాజు, మల్లేశ్వరి, రజిని, స్పందన, జగన్నాథరావు పాల్గొన్నారు. వైద్యుల వృత్తిని కొనియాడుతూ ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ సరికొండ రమాదేవి రాసిన కవితను సభలో చదివారు.



సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెలోకి

ప్రజాశక్తి - మంగళగిరి : మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అనేక రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరావు అన్నారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన మంగళవారం రెండో రోజు చేరుకుంది. ఇందులో భాగంగా కార్మికులు కళ్ళకు నల్ల రిబ్బన్లను కట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం కొత్త బస్టాండ్ మీదగా హాస్పిటల్ రోడ్ గాలిగోపురం మీదగా దేవస్థానం రోడ్డు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉమామహేశ్వరరావు మాట్లాడారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, ఇంజినీరింగ్, పారిశుధ్య కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని అన్నారు. న్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ఈ నెల నాలుగో తేదీ విజయవాడలో జరిగే సభకు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెలోకి వెళ్లాల్సి వస్తుందదన్నారు. ఎస్ఎస్ చెంగయ్య, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.బాలకృష్ణ, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ, ఫెడరేషన్ నాయకులు కె.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, కేదార్నాథ్, ఎన్.ప్రకాష్, కె,దుర్గారావు, పి.రాము పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు : జిఎంసి ప్రధాన కార్యాలయం ఎదుట ఇంజినీరింగ్ కార్మికులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఇంజినీరింగ్ విభాగం జిల్లా కన్వీనర్ పూనేపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. బి.ముత్యాలరావు, నాయకులు లలిత కుమారి, పాశం పూర్ణచంద్రరావు, కుమార్, విజయ్, కాటంరాజు, నరసింహారావు, రత్నబాబు, సుశీల పాల్గొన్నారు. పిడుగురాళ్లలోని బంగ్లా సెంటర్ నుండి హైలాండ్ సెంటర్ మీదుగా సినిమా హాల్ సెంటర్ వరకు నల్ల కండువులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. నరసరావుపేటలో గాంధీ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు.

జంట హత్యల కేసులో మరో ట్విస్ట్

ప్రజాశక్తి - తెనాలి : ఇటీవల ఇద్దరు మహిళల హత్య కేసులో నిందితులు పోలీసులకు మరో ట్విస్ట్ ఇచ్చారు. ఇదే తరహాలో మరో మహిళను కూడా హత్య చేసినట్లు నిందితులు విచారణలో అంగీకరించారు. దీంతో ఆ మహిళ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేందుకు మంగళవారం తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, త్రీ టౌన్ సిఐ ఎస్.రమేష్బాబు ఆధ్వర్యంలో మృతురాలి సమాధిని తవ్వించారు. దీనిపై తాహశీల్దార్, పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... ఈ నెల 19న పరిమిరోడ్డులో నివసించే దాసరి రాజేశ్వరి (65), పిటా అంజమ్మ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ హత్య కేసులో పోలీసులు ఈనెల 23న నిందితులైన పెరవలి కుసుమకుమారి, ఇళ్ల గోపికష్ణ, షేక్ అబ్దుల్ కలాం (మైనర్)ను అరెస్టు చేశారు. నిందితులు ఇదే తరహాలో మారీసుపేటకు చెందిన మరో మహిళ చావలి సుభాషిణి (65)ని కూడా హతమార్చినట్టు విచారణలో చెప్పారు. సుభాషిణికి ముగ్గురు కుమార్తెలున్నారు. వారు వివాహాలై వేరువేరు ప్రాంతాల్లో ఉంటున్నారు. సుభాషిణి ఇంటి ఎదురుగానే నిందితురాలు కుసుమ కుమారి నివాసం కూడా. మృతురాలితో కుసుమ కుమారి సన్నిహితంగా ఉండేది. ఏదైనా అవసరమైతే ఇంట్లో చిన్నపాటి పనులు కూడా చేసేది. మే 22, 23 తారీకులలో సుభాషిణి స్వల్ప అస్వస్థతకు గురవగా ఫోనులో సమాచారం తెలుసుకున్న కుమార్తె అల్లుడు ఆమెకు కావలసిన మందులు పంపించారు. 24న రాత్రి కూడా కుమార్తె, అల్లుడు సుభాషిణితో ఫోనులో సంప్రదించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. 25 ఉదయం తిరిగి సుభాషిణికి కుమార్తె ఫోన్ చేయగా స్పందన లేదు. వెంటనే కుసుమ కుమారికే వారు ఫోన్ చేసి వెళ్లి చూడాల్సిందిగా పురమాయించారు. కొద్దిసేపటికి కుసుమ కుమారి తిరిగి ఫోన్ చేసి సుభాషిణి అచేతనంగా పడి ఉందని ఫోన్లోనే పెద్దగా ఏడ్చి, హైరానా చేసింది. వెంటనే కుమార్తెలు బంధువులు వచ్చి చూసి సుభాషిణి మృతి చెందినట్లుగా నిర్ధారించుకొని మల్లెపాడు సమాధులలో అంత్యక్రియలు చేశారు. వాస్తవానికి సుభాషిణి ఒంటరిగా ఉండటం, ఆమె వద్ద నగలు ఉండటాన్ని గమనించి వాటిని అపహరించేందుకు పథకం వేసిన కుసుమ కుమారి, గోపికృష్ణ, షేక్ అబ్దుల్ కలాంతో కలిసి మే 25న తెల్లవారుజామున సుభాషిణిని అంతమొందించింది. ఫోరెన్సిక్, పోస్టుమార్టం నివేదిక రాగానే నిందితులపై తదుపరి చర్యలు ఉంటాయని చెప్పారు. మొత్తానికి కుటుంబ సభ్యులకు ఇలాంటి అనుమానం రాకుండా హత్య చేసిన మహిళే భూస్థాపన కార్యక్రమాలలో పాల్గొనడం, ఆ కుటుంబ సభ్యులతో అత్యంత సన్నిహితంగా మెలగడాన్ని మృతురాలి కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని ఉప్పలపాడు, వెంకట కృష్ణాపురం కౌలు రైతులకు మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి కె.రమణకుమార్ కౌలు రైతు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సంద ర్భంగా రమణ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని ఆర్ఎస్‌కెలలో వరి విత్తనాలు సబ్సిడీపై అందు బాటులో వున్నాయని రైతులందరు వినియోగించు కోవాలి అని తెలిపారు. కౌలు రైతులందరు కౌలు రైతు కార్డ్ సంబంధిత విఆర్ఓ ద్వారా తీసుకోవా లని సూచించారు. వెంకటకృష్ణాపురం సర్పంచ్ వెంక టే శ్వరరావు మాట్లాడుతూ సీజనుకు ముందుగానే ఎరువులు ఆర్ఎస్‌కె ద్వారా పంపిణీ చేయాలనీ కోరారు. సర్పంచ్ చేతులమీదుగా పలువురు కౌలు రైతులకు కౌలు గుర్తింపుకార్డు పంపిణీ చేశారు. కార్యక్రమలలో ఉప్పలపాడు సర్పంచ్ కర్నాటి శ్రీని వాసరావు, ఏఈఓ శివరావు, వీఆర్వో వెంకట్ పంచా యతీ కార్యదర్శి శ్రీదేవి, భానుమతి గ్రామ రైతులు కామేశ్వరరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వర్మీ ఎరువులను ప్రారంభించిన డీఎల్‌పీవో

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

సుప్రీమ్ ఎల్‌టిసి తుమ్మల పాలెం స్వచ్ఛ సంపద కేంద్రం తరుపున రైతు నేస్తం పేరుతో వర్మీ ఎరువులు అమ్మకాన్ని గుంటూరు డివిజనల్ పంచా యతీ అధికారి బి.శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గింజుపల్లి శివ రామ్ ప్రసాద్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు వర్మీ ఎరువులు కావలసి వారు ప్రత్తిపాడు పంచా యతీ వద్ద ఏర్పాటు చేసిన స్టాల్ లో అందుబాటులో ఉంటాయన్నారు. కిలో రూ. 10వేలు, ఐదు కిలోల ప్యాకెట్ రూ.15లు ఉంటుందని తెలిపారు. పాడి రైతులు పేడదిబ్బలు ఇస్తే వారికి 200కిలోలు వర్మీ ఎరువులు ఉచితంగా ఇస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శి షేక్.ఖాజా వలి, వార్డు నెంబర్ కాకాని సురేష్, డబ్బురీ వెంకటేశ్వరావు, శ్రీకాంత్, త్రిలోక్ పాల్గొన్నారు.

ఎంపీడీవోగా సిహెచ్. శ్రీనివాసరావు

ప్రజాశక్తి - రెంటచింతల

రెంటచింతల మండల ఎఫ్ఎసి (ఫుల్ అడిషనల్ చార్జి) ఎంపీడీవోగా సిహెచ్. శ్రీనివాస రావును నియమిస్తూ జిల్లా పరిషత్తు సీఈవో జ్యోతి బస్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు శ్రీని వాసరావు ఇక్కడ డిప్యూటీ ఎంపీడీవో గానే పని చేస్తున్నారు. ఇప్పటిదాకా ఇక్కడ పనిచేసిన కే.సరోజినీ దేవి గత నెల 30న ఉద్యోగ విరమణ చేశారు సిహెచ్ శ్రీనివాసరావు పంచాయతీరాజ్ వ్యవస్థలో వివిధ హోదాల్లో 38 సంవత్సరాల అనుభవం పొందారు బాధ్యతలు చేపట్టిన నూతన ఎంపీడీవో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని కలిశారు.

డెంగీవ్యాధిపై అవగాహన ర్యాలీలు

ప్రజాశక్తి - తాడేపల్లి

డెంగ్యూ వ్యాధి మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా జులై1 తేదీ నుండి 31 వరకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన ఆరోగ్య విద్యను అందించు టకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిలోని సీతానగరం, డ్రైవర్స్ కాలనీలో మంగళవారం అవగాహన కార్య క్రమా లు, ర్యాలీలు జరిగాయి. తాడేపల్లి ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ శాంతి మాట్లాడుతూ వర్షాకాలం ఆరం భం డెంగ్యూ తీవ్రత ఉండటం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి అని చెప్పారు. డాక్టర్ మానస మాట్లాడారు. చివరిగా ర్యాలీని తాడేపల్లి సీతా నగ రం పీహెచ్ సి,డ్రైవర్స్ కాలనీ పీహెచ్ సి పరిధిలో ప్రజలతో సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్స్ అనూష డాక్టర్ నాగేంద్ర, మలేరియా ఎస్ యు ఓ సుధీర్, సూపర్ వైజర్‌లు శంకర్‌రావు, శ్రీనివాస్ రావు,ధరణి, శ్రీలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములలో నిర్వహిస్తున్న పొగాకు కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులను కొనుగోలు కేంద్రంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మార్క్‌ఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నరసింహరెడ్డి సిడబ్ల్యుసి సిబ్బందిని ఉదయం ఆలస్యంగా రావడం వలన కొనుగోలు ఆలస్యం అవు తోందని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి ఐతా నాగేశ్వరావు, పొగాకు సేకరణ ముఖ్య అధికారులు రమేష్, సుబ్రహ్మణ్యం గోడౌన్‌కు వచ్చిన పొగాకు నాణ్యతను ఎలా పరీక్షిస్తారో రైతుల కు వివరించారు. ప్రస్తుతం ఉన్న పొగాకు 3 రకాలైన గ్రేడులుగా వస్తున్నాయని తెలిపినారు. మొదటి గ్రేడుకి రూ.12వేలు క్వింటా, రెండో గ్రేడుకి రూ.9 వేలు క్వింటా, మూడవ గ్రేడుకి రూ.6వేలు క్వింటా, పొగాకు సేకరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ పి.కృష్ణకాంత్, మండల వ్యవసాయాధికారి కె.రమణ కుమార్, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



పొగాకును పరిశీలిస్తున్న జెసి భార్గవ తేజ

పొలం దారి సమస్య పరిష్కారానికి సబ్ కలెక్టరుకు వినతి పత్రం

ప్రజాశక్తి - చేబ్రోలు

నారాకోడూరు గ్రామ రైతులు, తెలుగు దేశం పార్టీ అధ్య క్షుడు మైలావెంకటరామరాజు కలిసి సమస్యలపై సబ్ కలెక్టర్ వి సంజన సింహకి అర్జీ సమర్పించారు. కొంతకాలంగా వివా దాస్పదంగా మారిన స్థలం విషయంలో తెనాలి సబ్ కలెక్టర్ మంగళవారం జిల్లా మండల గ్రామ అధికారులతో కలిసి పరిశీ లించారు. అనంతరం ఆమె సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళా శాల నారాకోడూరు గ్రామ రైతుల మధ్య జరుగుతున్న రాక పోకల దారి విషయంలో సమస్య పరిష్కారం కొరకు పంచా య తీ రాజ్‌శాఖ, ఆర్డబ్ల్యుఎస్, రెవిన్యూ అధికారులు సమ న్వయం తో పనిచేసే సమస్యకు సంబంధించి వివరాలను అంద జేయా లని ఆదేశించారు. జిల్లా పంచాయతీ రాజ్ అధికారి, ఆర్ డబ్ల్యుఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్, తహశీల్దార్ ఎంపీ డీవో, డిప్యూటీఎంపీడీవో, ఎస్సై,పంచాయతీకార్యదర్శి పాల్గొన్నారు.

ఊపిరితిత్తుల వ్యాధులను నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఊపిరితిత్తుల వ్యాధులను నిర్లక్ష్యం చేయడం ఏ మాత్రం తగదని ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తులు తరచూ వైద్యుని సూచన మేరకు చికిత్స పొందాలని అనన్య సాయికృష్ణ హాస్పిటల్స్ అధినేత ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ సింగ రాజు సాయికృష్ణ అన్నారు. సత్తెనపల్లి పట్టణంలో మంగళవా రం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పుచ్చల పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజాశక్తి దినపత్రిక ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్య సేవలు అందిం చేందుకు వచ్చిన డాక్టర్ సాయికృష్ణకు ప్రజాశక్తి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివ రామ కృష్ణ, పల్నాడు ఇంచార్జ్ ఎన్ కృష్ణ డాక్టర్ సాయికృష్ణను సన్మానించారు. ప్రజాశక్తి దినపత్రిక యాజమాన్యం సామాజిక స్పృహతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సేవలను కొనియాడారు.

నకచర్ల ప్రాజెక్టు ఆలోచన ఆపండి

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణంలో ఉన్న పలు నీటిపారుదల ప్రాజె క్టులను పూర్తి చేయకుండానే మరో భారీ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించ తలపెట్టడం అర్థ రహితమని ప్రముఖ పర్యావరణ నిపుణులు ప్రొఫెసర్ కె.బయ్యపురెడ్డి అన్నారు. కేంద్ర అటవీ పర్యావరణ నిపుణుల కమిటీ బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించి, ఆ ప్రతిపాదనను వెనక్కి పంపిన తర్వాతనైనా రాష్ట్ర ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుకు స్వస్తి పలకాలని అన్నారు. మంగళవారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో మీడియా సమావేశంలో బయ్యపురెడ్డి మాట్లాడుతూ ఆర్థిక, సాంకేతిక, సామాజిక, పర్యావరణ పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా, నీటిపారుదల నిపుణులతో సంప్రదించకుండా హడావిడిగా ప్రతిపాదనలను రూపొందించి కేంద్రానికి పంపడం అవివేక మన్నారు. పోల వరం ప్రాజెక్టు వద్ద ఉన్న 180 అడుగుల నుండి 880 అడుగుల ఎత్తులో ఉన్న బనకచర్లకు నీటిని 9 చోట్ల పంపింగ్ చేయడం వ్యయ ప్రయా సలతో కూడుకున్న పని అన్నారు. సమావేశంలో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ప్రముఖ విద్యావేత్త ప్రొఫె సర్ డిఏఆర్. సుబ్రహ్మణ్యం, సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

ఎస్ఐ సదాశివరావుకు సన్మానం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వ హిస్తున్న సిహెచ్ సదాశివరావు పదవీ విరమణ సభను మంగళవారం నిర్వహించారు. ఎస్ఐ సదాశివరావు మాట్లా డుతూ సిబ్బంది అధికారులతో మమేకమై ప్రజలకు సేవలు అందించి సమాజంలో గుర్తింపు పొందాలని అన్నారు. సీఐ శివరామకృష్ణ, ఎస్సై సదాశివరావు అభినందనలు తెలిపారు.

అవసరాన్ని బట్టి డ్వాక్రా రుణం మంజూరు

ప్రజాశక్తి - దుగ్గిరాల

డ్వాక్రా గ్రూపు సభ్యులందరికీ ఒకేసారి కాకుండా వారి అవసరాన్ని బట్టి ఎప్పుడు కావాలంటే అప్పుడు బ్యాంకు రుణాలు మంజూరు చేస్తారని ఏపిఎం జి సురేష్ తెలిపారు. స్థానిక పంచా యతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహిస్తున్న మైక్రో క్రెడిట్ ప్లాన్(ఎంసిపి) విధానాన్ని పరిశీలించారు. ఈ విధానంలో గ్రూప్లో ఉన్న అందరూ సభ్యుల బయోమెట్రిక్ తీసుకుంటారని చెప్పారు. అనంతరం డ్వాక్రా మహిళలకు సలహాలు ఇచ్చారు.

హెల్త్ సెక్రటరీ బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-గుంటూరు

సచివాలయ హెల్త్ సెక్రెటరీల బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని కోరుతూ యునైటెడ్ విలేజ్ వార్డ్ హెల్త్ సెక్రటరీ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు విడుదల చేసిన జాబితాలో తప్పులు సరిచేయాలని యూనియన్ గౌరవాధ్యక్షులు వై.నేతాజి, నాయకులు కె.అన్నమ్మ, జంగం శ్యామ్‌లు డిఎంహెచ్ఓ దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఉదయం నుండి సాయంత్రం వరకూ వేచి ఉన్నా ఎలాంటి స్పందన లేకపోవటంతో కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో డిఆర్‌ఓ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ఆరా తీశారు. డిఆర్‌ఓకు సూచనల మేరకు తిరిగి డిఎంహెచ్ఓను కలిసిన నాయకులకు ఆమె పూర్తి సమాచారం ఇచ్చారు. ఒకవేళ హెల్త్ సెక్రటరీ పెట్టిన ఐదు ఆప్షన్లు కూడా దొరక్కపోతే వెంటనే వాళ్లకు ఫోన్ చేసి ఖాళీలు ఎక్కడెక్కడ ఉన్నాయో చెప్పి వారు కోరుకున్న స్థానాన్ని ఇస్తామన్నారు. హామీ మేరకు బదిలీలు అమలు జరపకపోతే భవిష్యత్తులో ఆందోళన చేపడతామని నాయకులు తెలియజేశారు.

రసాయనిక ఎరువుల వాడకం తగ్గించండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం మీద దృష్టి సారించాలని సత్తెనపల్లి మండల వ్యవ సాయ అధికారి బి.సుబ్బారెడ్డి రైతులకు సూచించారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడి లక్కరాజు గార్లపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పత్తి, మిరప, వరి పంటలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా జనుము, జీలుగ, పిల్లిపెసర సాగు చేసుకొని పూత దశలో భూమిలో కలియ దున్నటం వలన భూసారం పెరిగి నాణ్యమైన దిగుబడులు వస్తాయని రైతులకు వివరించారు. కౌలు రైతులు గ్రామంలోని రైతు సేవా కేంద్రాల ద్వారా భూయజమానుల అంగీకారంతో పంట సాగు హక్కు పత్రాలు పొందాలని సూచించారు. రైతులందరూ అధీకృత డీల ర్ల నుంచి విత్తనాలు కొనుగోలు చేయాలనీ,. మిరప సాగు చేసే రైతులు షేడ్ నెట్‌లలో నారు పెంచుకోవాలని సూచించారు. ఇలా పెంచుకోవటం వల్ల ఆరోగ్యవంతమైన మిరపనారు, తెగు ళ్ల, పురుగుల తాకిడి తగ్గించవచ్చునని తెలియ జేశారు. జీవన ఎరువులైన ఫాస్పరస్ సాలుబులైజింగ్ బ్యాక్టీరియా, అజోల్లా, వామ్‌జీవన ఎరువులు వాడుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఈవో శేషుబాబు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మెట్ట ప్రాంతాలలో సాగుచేసే ముందు పచ్చి రొట్ట ఎరువుల వాడకం ద్వారా భూమి సారవంతమై పంటల దిగు బడిని పెరుగు తుందని మండల వ్యవసాయాధికారి బి. పాప కుమారి తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఏవో పాపకుమారి మండలంలోని లచ్చమ్మ బావి గ్రామంలోని పత్తి పంట పొలాలను సందర్శించారు.పచ్చిరొట్ట పైర్లు జనుము, జీలుగ, పెసర, పిల్లిపెసరను సాగుచేసి, వాటిని భూమిలో కలియ దున్నడం ద్వారా సేంద్రీయ పదార్థాలు, నత్ర జని నేలకు అందుతాయన్నారు. వివిధ పంటలను సాగు చేసే కౌలు రైతులు సంబంధిత గ్రామ రెవిన్యూ అధికారిని సంప్ర దించి సిసి ఆర్‌సి(కౌలుకార్డు) పొందాలని తెలిపారు. వీఏఎలు జగన్ నాయక్, అంజీనాయక్, రైతులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండల పరిధిలోని న్యూటన్స్ ఇనిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగా హన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ సైబర్ క్రైమ్ చీఫ్ అడ్వైజర్ ప్రదీప్ కుమార్ కొత్తపల్లి హాజరై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. విద్యార్థులు సైబర్ క్రైమ్ పట్ల అప్ర మత్తంగా ఉండాలని పలు జాగ్రత్తలను సూచిం చారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ జొన్న శ్రీనివాసరెడ్డి ప్రిన్సిపల్ జగ దీష్‌కుమార్ రెడ్డి కళాశాల అధ్యాపకులు విద్యా ర్థులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి - తెనాలి

వేసవి సెలవుల అనంతరం విద్యాసంస్థలు పున: ప్రారం భం కావడంతో ఆయా సంస్థల వాహనాలను రవాణా శాఖ అధికా రులు మంగళవారం తనిఖీ చేశారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాఘవరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ జి.అమృతవాణి నేతృత్వంలో నిర్వహించిన తనిఖీలలో పత్రాలు సరిగాలేని వాహనాలపై ఆరు కేసులు నమోదు చేసి రూ.17వేలు అపరాధ రుసుం వసూలు చేసినట్లు తెలిపారు. రవాణాశాఖ హోంగార్డులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చేబ్రోలు

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. చేబ్రోలు ఎస్ఐ డి.వెంకటకృష్ణ ఎస్సై తెలిపిన వివరాలు ఆదివారం తెల్ల వారు ఝామున సుమారు 3 నుండి 3.30 గంటల సమయం లో చేబ్రోలు మండలం, గరువుపాలెం దగ్గర ఒక గుర్తు తెలి యని వ్యక్తి వయసు: 33 సం.లు గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. 108 అం బులెన్సులో తెనాలి ప్రభుత్వ ఆసుపత్రి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం గుంటూరు జనరల్ ఆసుపత్రికి తరలించారు. జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుని వివరాలు ఎస్ఐ ఫోన్ నెంబర్ 8688831384కు గాని లేదా చేబ్రోలు పోలీస్‌స్టేషన్ నెంబర్ 08644-254233కిసమాచారం అందించవలెను తెలిపారు.

గంజాయి తాగుతున్న ముగ్గురి అరెస్టు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని జాగుపాలెం, కొత్త ఓగేరు వాగు బ్రిడ్జి వద్ద గంజాయి తాగుతున్న, విక్రయిస్తున్న ముగ్గురిని సోమవారం రాత్రి అరెస్టు చేసినట్లు సిఐ రమేష్ తెలిపారు. స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వారి నుంచి సుమారు అరకిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ పి.హజరత్తయ్య, సిబ్బంది ఈ ఆపరేషన్ నిర్వహించారు. సోమవారం సాయంత్రం చేపట్టిన ఈ దాడుల్లో నిందితులు దాసరి పవన్‌సాయి (36), శ్రీని వాసరావు కుమారుడు, కటికల సింగయ్య (21), రమేష్ కుమా రుడు, వేముల దుర్గా ప్రసాద్ (24), వెంకటేశ్వర్లు కుమారుడు పట్టుబడ్డారు. అరెస్టు చేసిన నిందితులను మంగళవారం రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచామన్నారు.

నిర్మల, రహంతుల్లా సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఉపాధ్యాయులు దర్శి నిర్మల, రహంతుల్లా లు పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలు ఆదర్శనీయమని పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకూరపాడు గ్రామం లోని హెచ్‌డబ్ల్యు పాఠశాలలో 8 సంవత్సరాలుగా దర్శి నిర్మల, రహం తుల్లాలు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. వీరు వేరే పాఠశాలలకు బదిలీ అయ్యారు. హెచ్ డబ్ల్యు పాఠ శాలలో, పాఠశాల హెచ్ఎంరాయపూడి సాంబశివరావు, శీలంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో సన్మానించారు.

ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - పెదకాకాని

జన్మదిన వేడుక లను ఆశ్రమాలలో నివ సిస్తున్న పిల్లలు, వృద్ధుల మధ్య చేసు కోవాలని రాష్ట్ర బీసీ సంఘ జనరల్ సెక్రె టరీ కుక్కల రాంప్రసాద్ అన్నారు. మంగళవారం రాష్ట్ర బీసీ సంఘం నాయకులు రమేష్ గౌడ్ జన్మదిన సందర్భంగా వెని గండ్ల గ్రామంలో లీమ వెల్ఫేర్ ఆశ్రమంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేసి భోజన వితరణ చేశారు. నాయకులు మధు సూదన్, శ్రీనివాసరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రాణదాతలకు ప్రణామం

వైద్యుల దినోత్సవం సందర్భంగా గుంటూరు నగరం, పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలో ప్రజాశక్తి ఆధ్వర్యంలో మంగళవారం మెగా వైద్యశిబిరాలు నిర్వహించారు. సత్తెనపల్లిలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, పల్నాడు జిల్లా జెసి సూరజ్ ధనుంజయ్ గనోరే, గుంటూరులో ఎమ్మెల్యే గళ్లా మాధవి, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ ఎస్ఎస్వి రమణ, శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు పలు విభాగాల్లో వైద్య పరీక్షలు చేయడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తొలుత వైద్యులను ఘనంగా సత్కరించారు.


సత్తెనపల్లిలో ప్రజాశక్తి ప్రచురించిన వైద్యరంగం ప్రత్యేక అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు


గుంటూరులో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి


గుంటూరులో సత్కారం పొందుతున్న వైద్యులు సుందరాచారి, రమణ ఎస్ఎస్వి, రాజునాయుడు


సత్తెనపల్లిలో మందుల కౌంటర్‌ను ప్రారంభిస్తున్న పల్నాడు జెసి


సత్తెనపల్లిలో బిసి రాయ్, కొరటాల సత్యనారాయణ, పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటాల వద్ద ఎమ్మెల్యే, జెసి నివాళులు


సత్కారం పొందుతున్న డాక్టర్ పి.విజయ


సత్కారం పొందుతున్న డాక్టర్ రావెల శ్రీగీత


గుంటూరు సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు


సత్తెనపల్లి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, పల్నాడు జెసి సూరజ్, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ, సిహెచ్.శంకర్, పి.సూర్యప్రకాశరావు


డాక్టర్ యర్రబాల నరసింహారావు


సత్కారం పొందుతున్న డాక్టర్ నాగశ్రీవిద్య


సత్కారం పొందుతున్న డాక్టర్ అరుణ


సత్కారం పొందుతున్న డాక్టర్ ఎర్రారపు మాధవిలత


గుంటూరు శిబిరంలో రక్త, కంటి వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది


సత్తెనపల్లి శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు


సత్కారం పొందుతున్న డాక్టర్ మల్లేష్


సత్కారం పొందుతున్న డాక్టర్


సత్కారం పొందుతున్న డాక్టర్ పి.రాజశేఖర్



డాక్టర్ కుడారి ప్రదీప్‌కు సత్కారం


డాక్టర్ రాజీవ్‌కు సత్కారం


సత్కారం పొందుతున్న డాక్టర్ సరికొండ రమాదేవి


సత్కారం పొందుతున్న డాక్టర్


సత్కారం పొందుతున్న డాక్టర్ రవీందర్ గోపి


సత్కారం పొందుతున్న డాక్టర్ సింగరాజు సాయికృష్ణ


సత్కారం పొందుతున్న డాక్టర్ సాయికుమార్


సత్కారం పొందుతున్న డాక్టర్ వై.మణికిరణ్‌రెడ్డి


ఓపీలు రాస్తున్న మోరియా స్కూల్ విద్యార్థులు, వాలంటీర్లు


సత్తెనపల్లి శిబిరంలో రక్త పరీక్షలు


సత్కారం పొందుతున్న డాక్టర్ కొనకంచి రాజేష్‌బాబు


సత్కారం పొందుతున్న డాక్టర్ ఎస్.రఘునాథ్


సత్కారం పొందుతున్న డాక్టర్ షేక్ మహ్మద్ నయీమ్


సత్కారం పొందుతున్న డాక్టర్ వై.షేక్


సత్కారం పొందుతున్న డ్రగ్ అసోసియేషన్ సెక్రెటరీ చంద్రశేఖర్


సత్కారం పొందుతున్న మోరియా స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్న


డాక్టర్ కెవిఎస్ సాయిప్రసాద్


ఎ.మోహన్‌కు సత్కారం


ప్రజాశక్తి డాక్టర్స్‌డే ప్రత్యేక అనుబంధాన్ని చదువుతున్న కన్నా లక్ష్మీనారాయణ, పల్నాడు జెసి


సత్కారం పొందుతున్న డాక్టర్ రోషన్ కుమార్


సత్కారం పొందుతున్న డాక్టర్ మహిధర్

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని 16వ వార్డులో ఇంటి ఇంటికి వెళ్లి వద్ధులకు దివ్యాంగులకు, అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే మంగళవారం పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు యెలినేడి రామస్వామి దరువూరి నాగే శ్వర రావు టిడిపి పట్టణ అధ్యక్షులు మస్తాన్వలి కార్యదర్శి జాన్ బాబ తెలుగు యువత అధ్యక్షులు కార్తీక్ మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అచ్చంపేట

అచ్చంపేట మండల పరిధిలోని ఓర్వకల్లు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. టిడిపి మండల అధ్యక్షులు ఎన్ ఆశీర్వాదం, గంధం కోటేశ్వరరావు మహిళా అధ్యక్షురాలు చల్ల అనుపకళ, ఎంపీ డీవో కే.శ్రీనివాసరావు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పట్టణ పరిధిలో 95 శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలిపారు. రూ. 6,882 మంది పెన్షన్దా రులకు రూ 2.76 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు.

మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ లోమెరిసిన క్రీడా కెరటం

ప్రజాశక్తి - రెంటచింతల



కోటేశ్వరి

మండల కేంద్రమైన రెంటచింతలలో 2 సచివాల యంలో మహిళా పోలీస్గా పని చేస్తున్న చిన్నపరెడ్డి కోటే శ్వరి సౌత్ ఇండియా స్థాయిలో నిర్వహించబోయే రైఫిల్ షటిం గ్ పోటీలకు అర్హత సాధిం చింది. గత నెల 21 నుంచి హైదరాబాదులోనే సెంట్రల్ యూనివర్సిటీలో రెండు తెలు గు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన ఎయిర్ రైఫిల్ షటింగ్ విభాగంలో 332 పాయింట్లతో కేరళలో జరగ బోయే పోటీల్లో పాల్గొననుంది. 2023లో అంతర్ జిల్లాల క్రీడా పోటీల్లో పాల్గొన్నఈ యువ క్రీడాకారిని గోల్డ్ మెడల్ సాధించింది మహిళా పోలీస్గా విధులు నిర్వహిస్తూనే షఉటింగ్పై మక్కువతో ప్రతి ఆదివారం గుంటూరు వెళ్లి శిక్షణ తీసు కుంటోంది శివకోటేశ్వరి కేరళలో జరగబోయే పోటీల్లో విజయం సాధించాలని పలువురు కోరుకుంటున్నారు.

విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచండి : డిఈఓ

ప్రజాశక్తి - చేబ్రోలు

విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలనీ, సామర్థ్యల ఆధారంగా విద్యాబోధన చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారా కోడూరు పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. నూతనంగా చేరిన ఆరో తరగతి విద్యార్థులతో ముచ్చటిం చారు. ఈ విద్యా సంవత్సరం నూతనంగా 165 మంది విద్యార్థులు పాఠశాలలో చేర్పించినందుకు ప్రధానోపాధ్యాయు లను అభినందించారు. మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇచ్చే సర్వేపల్లి రాధాకష్ణ మిత్ర కిట్టు, పుస్తకాలు బ్యాగులు పంపిణీ పరిశీలించారు. కార్యక్రమంలో ఎపిసి సమగ్ర శిక్ష గుంటూరు ఐ.పద్మావతి జిసిడిఓ సుజాత పాల్గొన్నారు.

నాదెండ్ల డీటీగా షేక్ సల్మాన్

ప్రజాశక్తి - నాదెండ్ల

నాదెండ్ల ఉప తహశీల్దారుగా షేక్ సల్మాన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన పల్నాడు జిల్లా కలెక్టరు కార్యా లయం నుండి నాదెండ్లకు బదిలీపై వచ్చారు. మంగళవారం బాధ్యతలు చేపట్టిన సల్మాన్ ను తహశీల్దార్ చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది అభినందించారు. అదే సమయంలో తహశీల్దార్ను కలవడానికి వచ్చిన మండలంలోని కూటమి నేతలు సల్మాన్కు శుభాకాంక్షలు తెలియజేశారు. బదులుగా ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

వైద్యుల సేవలు చిరస్మరణీయం



కేక్ కట్ చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - అచ్చంపేట

మారుమూల గ్రామమైన అచ్చంపేట మండలంలో 48 సంవత్సరాలుగా వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ ఎం మధు సూదన్రావు సేవలు చిరస్మరణీయమని పలువురు అన్నా రు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా అభయాం జ నేయ స్వామి విగ్రహం సెంటర్లో మధుసూదనరావుకు పూలమాలతో అచ్చంపేట మండల ఆర్ఎంపి వైద్యుల సం ఘం సత్కరించారు. వక్తలు మాట్లాడుతూ ఎటువంటి సౌక ర్యాలులేని రోజుల్లో అచ్చంపేటలో వైద్యసేవలు అంది స్తూ సేవా దృక్పథంతో పని చేసిన మధుసూదనరావు ప్రశం సించారు. ఉద్యోగరీత్యా కుటుంబ సభ్యులు ఆ రోజుల్లోనే వైద్యవృత్తిలో కొనసాగుతూ అమెరికాలో స్థిరపడినా తాను మాత్రం ఇక్కడే ఉండి సేవలు అందించారన్నారు. ఎవరికైనా ఎమర్జెన్సీ అయితే సైకిల్, లేదా గుర్రపు బండి పై వెళ్లి వైద్య సేవలు అందిం చారన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఆర్ఎంపీ వైద్యులు షేక్మీరా, ఎస్ వెంకటేశ్వర్లు, సుబ్బయ్య శాస్త్రి ఆర్ఎంపి సంఘం అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా, పి సునీల్ కుమార్ జి శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, జై మోహన్రావు, కే.మల్లికార్జున రావు, వి శ్రీనివాసరావు, షేక్ సైదా, ల్యాబ్ నిర్వహికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణంలో రోటరీ క్లబ్ ఆఫ్ పండరీ పురం ఆధ్వర్యంలో డాక్టర్ బి.సి. రాయ్ జయంతి సందర్భం గా అంతర్జాతీయ డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైద్య సేవల్లో విశేష కృషి చేస్తున్న పలువురు ప్రముఖ వైద్య నిపుణులను సన్మానించినట్లు క్లబ్ అధ్యక్షులు బోనం. వెంకటేశ్వరరావు తెలిపారు. పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ కొల్లాఅమర్, డాక్టర్ పిన్నిం టి సాహితి, డాక్టర్ లింగా అప్పారావు, డాక్టర్ మక్కెన వంశీ కృష్ణను రోటరీ క్లబ్ ఆఫ్ పండరిపురం సభ్యులు సన్మానిం చారు. రోటరీ క్లబ్ కార్యదర్శి దోరడ్ల శివనాగ మనోజ్ కు మార్, క్లబ్సభ్యులు రాజు, సింగలరావు, దాసునయన, లింగయ్య చౌదరి, బి. నాగేశ్వరరావు,దినేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

'డాక్టర్స్ డే'సందర్భంగా సత్తెనపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో పట్టణంలోని పలువురు ప్రముఖ వైద్యులను సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ లయన్ కంబాల వెంకటేశ్వరరావు మాట్లాడారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వీరాంజనేయులు, కార్యదర్శి రమేష్, మాజీ అధ్యక్షులు పొన్నె కంటి కిషోర్ కుమార్, సభ్యులు తవిటి భావనారాయణ మంచి కంటి వెంకటేశ్వరరావు, కోట వెంకటేశ్వర్లు, విష్ణు, కొండవీటి రాజు, పెద్దింటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వివిఆర్ కృష్ణ మాచార్యులు, డాక్టర్ వైద్యుల సుధాకరరావు, డాక్టర్లు ఆళ్ల శారదా, స్థిమిత, చిరంజీవి, సాయికృష్ణ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ లక్ష్మణరావు, ఆయుర్వేద డాక్టర్ వివిఆర్ కృష్ణమాచార్యులను సన్మానించారు.

ప్రజాశక్తి - మాచర్ల

రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల నూతన కార్యవర్గ అధ్యక్షులు తుమ్మల సత్యప్రసాద్, సెక్రెటరీ ఆలేటి కోటేశ్వరరావు, ట్రెజరర్ యనమదల వెంకట్రామయ్య ఆధ్వర్యంలో వైభవ్ రెసిడెన్షియల్ ఫంక్షన్ హాల్లో వైద్యుల దినోత్సవ వేడుకను నిర్వహించారు. ప్రముఖ డాక్టర్లు ఎస్.మురహరిరావు, కొండవీటి రామకోటయ్య, మూఢవత్ దశరథ్ చౌహన్, గోను గుంట్ల శ్రీకాంత్, మంద వంశీలను సత్కరించారు. కార్యక్రమంలో ఆలేటి కోటేశ్వరరావు, మాజీ అధ్యక్షురాలు కొండవీటి కష్ణకుమారి, మాజీ సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, సీనియర్ రొటిరియన్లు కన్నెగంటి భాస్కరాచారి, చెరుకూరి నరసింహారావు, కోనేరు శంకర్, మేడం నాగేశ్వరరావు, కూని శెట్టి పుల్లారావు, ఆడిటర్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని లయన్స్ క్లబ్ గవర్నర్ గెస్ట్ చుండూరు వెంకటేశ్వర్లు అన్నారు. డాక్టర్సడే సందర్భంగా లైన్స్ క్లబ్ పల్నాడు ఆధ్వర్యంలో పలువురు వైద్యులను సన్మానించారు. డాక్టర్ మురళీకష్ణ, డాక్టర్ ఉషా రాణి, డాక్టర్ సౌమ్య, డాక్టర్ విడియాల హరీష్ను ఘనంగా సన్మానించారు. చార్టర్ డే సందర్భంగా ఆడిటర్ చంద్రంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కెపి చంద్ర శేఖర్ రెడ్డి, ఫాస్ట్ ప్రెసిడెంట్లు మేడం నాగేశ్వరావు, ఓరుగంటి చెన్నకేశవరావు, అల్లం వెంకటేశ్వరరెడ్డి, క్లబ్సభ్యులు బత్తుల ఏడుకొండలు, ఆర్టీసీ వెంక టేశ్వర్ రెడ్డి, నామేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెం, రొంపిచర్ల ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలో మంగళవారం"డాక్టర్ డే"దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు డాక్టర్ రేవతిభాయి, డాక్టర్ జగన్ నరసింహారెడ్డి, డాక్టర్ సాయిబాబును వైద్యసిబ్బంది సన్మా నించారు. వైద్యవృత్తి పవిత్రమైనదని అన్నారు. కార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ ఎం లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

మానవాళికి సేవలు అందించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.సి రాయ్ స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించా లని స్థానిక పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ఇజాస్ అబ్దుల్ రెహమాన్ అన్నారు. రోజు పని చేస్తూ ప్రజలకు సేవ అందిం చటమే డాక్టర్ల లక్ష్యమన్నారు. డాక్టర్ ఇందిరా మాట్లాడుతూ పేషెంట్ కోలుకుంటేనే డాక్టర్ సంతోషంగా ఉంటారని డాక్టర్తో పాటు ఆరోగ్య సిబ్బంది అంతా కలిసికట్టుగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది సుబ్బారావు, శ్రీలక్ష్మి భాగ్యలత కుమారి బుజ్జి లీలకుమారి, సుకుమారి సునీత, మాల, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

రాష్ట్రంలో మారుతోన్న పేద, బలహీనవర్గాల జీవితాలు

చీఫ్విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినదగ్గర్నుంచి పేద, బలహీనవర్గాల జీవితాల్లో కొత్తవెలుగులు వస్తున్నాయని, ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతున్నాయని చీఫ్విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గడిచిన ఏడాదిలో ఒక్క పింఛన్లకే రూ.34వేల కోట్లు వ్యయం చేశారనీ, అన్ని రకాల సంక్షేమ పథకాలకు రూ.లక్ష కోట్లకు పైగా వెచ్చించిన ఘనత కూటమి ప్రభుత్వం, ముఖ్య మంత్రి చంద్రబాబుది అన్నారు. ఫలితంగానే ప్రభుత్వం,.. పథకాల సాయంతో ప్రజల జీవితాల్లో కొత్త మార్పును చూస్తున్నామన్నారు. వినుకొండ 3వ వార్డు ఇందిరా నగర్లో మంగళవారం నిర్వహించిన సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆంజనేయులు, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందించారు. అనంతరం మాట్లా డుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడటం తమ బాధ్యత అని ఉద్ఘాటించారు. ఇందు లో భాగంగా ప్రతినెల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, వారి సమస్య లను తెలుసు కుని, వారికి అండగా నిలబడటం ద్వారా ఇది అందరి ప్రభుత్వం అనే సందేశాన్ని కూడా బలంగా ఇస్తున్నా మన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సి లర్లు, నాయకులు, పాల్గొన్నారు.

సహకారం ద్వారానే సత్వర అభివద్ధి, ఆర్థిక పురోభివృద్ధి

జిల్లా సహకార అధికారి ఎం.నాగరాజు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఐక్య రాజ్య సమితి 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో మంగళ వారం నుండి 6వ తేదీ వరకు సహకార ఉద్యమ కార్య క్రమా లు జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగం గా ఇక్కుర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సం ఘం ఆవరణలో మొక్కలు నాటారు. జిల్లా సహకార అధి కారి ఎం.నాగరాజు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని అన్ని ప్రాథమిక సహకార సంఘ కార్యాలయాలలో అంతర్జా తీయ సహకార దినోత్సవ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇక్కుర్రు ప్రాథమిక సహకార సంఘ సేవలను రైతులు విని యోగిం చుకోవాలని తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సం ఘం ఆర్థికంగా బలబడటానికి రైతులు సహకరించాలని డివిజనల్ సహకార అధికారి కె.తిరుపతయ్య అన్నారు. పిఎసిఎస్ మరింత అభివద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఉందని సబ్ డివిజనల్ సహకార అధికారి స్వర్ణ చినరామిరెడ్డి అన్నా రు. సంఘ సిఈఓ కంటు శ్రీనివాసరావు రమేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాధితులకు పరిహారం చెల్లింపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చెట్టినాడ్, భవ్య సిమెంట్స్ కార్యకలాపాల కారణంగా పంట నష్టపోయిన రైతులు, ఇళ్లు దెబ్బతిన్న కుటుంబాలకు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎంపీ లావు శ్రీకష్ణ దేవరాయలు పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. మంగళవారం పెదగార్లపాడు గ్రామంలో భారీ సంఖ్యలో రైతులు, స్థానికుల సమక్షంలో చెక్కుల పంపిణీ చేశారు. సిమెంట్ కంపెనీలకు భూము లిచ్చిన రైతుల కుటుంబాలకు ఆయా కంపెనీలలో 35 మం దికి శాశ్వత ప్రాతిపదికన, మరో 15 మందికి కాంట్రాక్టు విధానంలో మొత్తం 50 మందికి ఉద్యోగ నియామక పత్రా లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి మురళి, గురజాల ఆర్డీఓ మురళీ కష్ణ, డీఎల్డిఓ గబ్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు అవగా హన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి అన్నారు. జాతీయ డెంగీ వ్యతిరేక మాసోత్స వాలలో భాగంగా మంగళవారం నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద నుండి ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని డాక్టర్ బి.రవి ప్రారం భించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల భాగ స్వామ్యంతోనే డెంగీవ్యాధిని నివారించగలమని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలోని వ్యర్థాలను తొలగించి దోమలువృద్ధి చెంద కుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జిల్లా మలేరియా అధికారి కె.రవీంద్ర రత్నాకర్ మాట్లాడుతూ దోమలు కాటుకు గురి కాకుండా శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను ధరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ పద్మా వతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ బి. గీతాంజలి, వైద్య సిబ్బంది డాక్టర్ హనుమకుమార్, డాక్టర్ రాజేశ్వరి, సిహెచ్. వెంకటేశ్వర్లు,కె. శ్రీనివాస్, కుంచాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు

ప్రజాశక్తి - మాచర్ల

ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలను అందిస్తా మని ఎస్బిఐ మెయిన్ బ్రాంచీ చీఫ్ మేనేజర్ ఎం.సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం ఎస్బిఐ 71వ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బ్రాంచి ఆవరణలో ఖాతాదారుల సమక్షంలో కేక్ కట్ చేసి బ్యాంక్ ఉద్యోగులకు, ఖాతాదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖాతాదారులతో జరిగిన సమావేశంలో చీఫ్ మేనేజర్ సతీష్కుమార్ మాట్లాడుతూ ఖాతా పుస్తకాల నిర్వహణ నుండి నేడు కంప్యూటర్ ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు నాడు భద్రత కొరకు నగదు డిపాజిట్ చేయటం, విత్డ్రాలకు పరిమితమైనట్లు తెలిపారు. వ్యాపారులకు ఓడి సౌకర్యం కల్పించి తక్కువ వడ్డీతో వారి వ్యాపార ఉన్నతికి సహకారం అందిస్తున్నట్లు వివరించారు. అనంతరం ఖాతాదారులకు, సిబ్బందికి మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, సిబ్బంది ఆశోక్కుమార్, సునీల్ కుమార్, పున్నారావు, యశ్వంత్, రాజన్, చంద్ర మోహన్, బాబునాయక్, రత్నశ్రీ, శిరిషా, సందీప్ పాల్గొన్నారు.

శివాలయం చైర్మన్గా కొత్త గోపాలరావు

ప్రజాశక్తి - రెంటచింతల

మేజర్ పంచాయతీ రెంటచింతలలో అతి పురాతన మైన శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం (శివాలయం) నూతన అధ్యక్షుని పేరును ఖరారు చేస్తూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మా నందరెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ప్రముఖ టిడిపి నేత ఆర్యవైశ్య వర్గానికి చెందిన కొత్త గోపాల్రావుతో పాటు మరో తొమ్మిది మంది కమిటీ సభ్యులను ప్రకటించారు ఈ సంద ర్భంగా తమ పదవి రావడానికి కారకులైన టిడిపి నేతలకు గోపాలరావు కృతజ్ఞతలు తెలిపారు.

శిరిగిరిపాడు నుంచి ఇంటింటికి శ్రీకారం

ప్రజాశక్తి - మాచర్ల

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నెల రోజులు పాటు నిర్వహించే "సుపరి పాలనలో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియో జకవర్గ పార్టీ శ్రేణులకు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 8.30 నిమిషాలకు వెల్దుర్తి మండలం, శిరిగిరిపాడు గ్రామంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని ఆయన వెల్లడించారు.

తెనాలి జిజిహెచ్‌లో మందులు, వైద్యుల కొరత లేదు

ప్రజాశక్తి తెనాలి

జిల్లా వైద్యశాలలో మందులు, వైద్యుల కొరత లేదని జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ బివి రంగారావు చెప్పారు. జిల్లా వైద్యశాలను మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపి, ఇన్ పేషెట్, లేబరేటరీ, రేడియేషన్, రక్తనిధి, మందుల నిల్వ, సిబ్బంది హాజరు తదితర వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ఓపి విభాగంలో శానిటేషన్ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని మెడికల్ సూపరింటెండెంట్ కు వివరించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించామన్నారు. ఫేషియల్ అటెండెన్స్ 90 శాతం నమోదయిందైందన్నారు. ఆసుపత్రిలో 11మంది స్టాఫ్ నర్సులు బదిలీపై వెళ్లారని, వారి స్థానంలో నలుగురిని డిప్యూటేషన్ పై కేటాయించినట్లు చెప్పారు. త్వరలో చేపట్టనున్న ఖాళీల భర్తీలో మిగిలిన స్టాఫ్ నర్స్ లను కూడా భర్తీ చేయనున్నామన్నారు. ఆప్తమాలజిస్ట్ బదిలీపై వెళ్లారని వారి



వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డాక్టర్ రంగారావు

స్థానంలో కూడా త్వరలో ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామన్నారు. ఆసుపత్రిలో సెక్యూరిటీ విభాగానికి సంబంధించి కొత్త వారికి టెండర్ కేటాయించినట్లు చెప్పారు. శానిటేషన్ విషయంలో ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్లు సరిగా పనిచేయకపోవడంతో కొత్తవారికి కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రోగులకు అందించే డైట్ ఐదు రకాలుగా ఉంటుందని దానిని విధిగా వైద్యులు పరీక్షించాలని చెప్పారు. పరికరాల విషయానికి వస్తే ఎం ర్ ఐ అందుబాటులో ఉందని, సి టి స్కాన్ కు స్వల్ప మరమ్మతులు ఉన్నాయని దానిని కూడా అందుబాటులోకి తెస్తామని, ఎలాంటి మరమ్మతులున్నా 24 గంటలలో పూర్తిచేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రసూతి విభాగంలో గతంలో 60 నుంచి 70 శాతం సిజేరియన్ ఉండేదని, దానిని 50 శాతానికి తగ్గించినట్లు చెప్పారు. జనరల్ సర్జరీ విషయానికి వస్తే గత నెల 500 ఆపరేషన్లు జరిగినట్లు చెప్పారు. ఇది రాష్ట్రంలోనే అధికమన్నారు. అలాగే గత నెలలో 279 ఆరోగ్యశ్రీ కేసులు ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా దాదాపు కోటి రూపాయలు ఆసుపత్రికి అదనపు ఆదాయం చేకూరుతుందని, దాని ద్వారా అవసరమైన అత్యాధునిక పరికరాలు కొనుగోలుకు వెసులుబాటు కలుగుతుందన్నారు. నిబంధనల మేరకు ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో 560 మందులు అందుబాటులో ఉండాల్సి ఉండగా 524 మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎట్టి పరిస్థితులలోను రోగులు మందులు బయట కొనుగోలు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఆయన వెంట వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్డీయే కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేసారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్ రామనామ క్షేత్రం 5వ లైన్ వద్ద డ్రైన్లు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. డ్రైన్లు మరియు 24వ డివిజన్ లోని పీకల వాగుపై 28 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణానికి, మొత్తం 1.21 కోట్ల రూపాయల అంచనాల వ్యయంతో నిర్వహించ తలపెట్టిన వివిధ అభివద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని)లు శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేసారు. అదే విధంగా డాక్టర్స్ డే సందర్భంగా చిన్నపిల్లల వైద్య



నిపుణురాలు డాక్టర్ సుస్మితను ఎమ్మెల్యే, మేయర్ సత్కరించారు .కార్పొరేటర్లు నిమ్మల రమణ, అడకా పద్మావతి, ఉప్పధల సాంబ, వద్రాణాం హరిబాబు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు, ఆళ్ల హరి, అడపా బాబు, బాబు, బుడే, తుమ్మల నాగేశ్వరరావు, కోటేశ్వరావు,జానీ బాషా, ప్రమీల, ఈడే మురళి పాల్గొన్నారు.

9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- తాడేపల్లి

జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా 10 కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు జరగబోయే జాతీయ సమ్మెలో పాల్గొనాలని మంగళవారం తాడేపల్లి గ్రామీణ చైతన్య బ్యాంకు మేనేజర్ ను సిఐటియు, ఏ ఐ టి యు సి నాయకులు సమ్మె నోటీసు అందజేశా రు. కార్యక్రమంలో సిఐటి యు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, నీరుడు దుర్గారావు,ఏఐటిసి నాయకులు టి వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి- దుర్గి

ఈనెల 9 వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఉద్యోగస్తులు ,కార్మికులను, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయ నాయక్ కోరారు. మండల కేంద్రమైన దుర్గి లో సిఐటియు మండల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో సిఐటియు నాయకులు వి వెంకట్రావు, తులసమ్మ, అంకమ్మ, బాబు, శివ ,సత్యం ,అంగన్వాడి, ఆశ ,డాల్ మిల్, వీఆర్ఏ, తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -మేడికొండూరు

బంద్ విజయవంతం చేయాలని మండల ప్రజా సంఘాల కన్వీనర్ బోట్ల రామకృష్ణ అన్నారు. మేడికొండూరు పంచాయతీ వర్కస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యములో గ్రామ పంచాయితివర్కర్స్ ఆద్యక్షుడు జి బెన్ని తదితరులు పంచాయతి ఇన్‌చార్జి రవీంద్రనాథ్‌కు వినతి పత్రము ఇచ్చారు. కార్యక్రమము లో సిఐటియు వివిధ వివిధ శాఖల సభ్యులు డి.శివ బాబు,బాల కోటయ్య, మార్కు ఇంకా త దిరులు పార్కన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కూటమి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక వర్గానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటుందని పరిమితులు లేని 14 నుండి 20 గంటల పని విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కార్మిక హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ అన్నారు. మంగళవారం నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో సార్వత్రిక సమ్మె జయప్రదంకై ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు నిర్మల అధ్యక్షత వహించారు.



తాడేపల్లిలో ప్రచారంలో నాయకులు

ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ఆర్థిక విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను అదానీ, అంబానీలకు దేశ సంపదను కట్టబెట్టే కుట్రలు మోడీ మానుకోవాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ పని గంటల పెంపు విధానం అమలు చేయాలని నిర్ణయించడం సిగ్గుచేటని, రాత్రి సమయంలో మహిళలతో పని చేయించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులను కాలరాసే విధంగా పని గంటలను పెంచుతూ కూటమి ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏ రంగంలో పని చేసే కార్మికులకైనా కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని అవహేళన చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్మికవర్గానికి తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. సిఐటియు జిల్లా కోశాధికారి డి శివకుమారి మాట్లాడుతూ కార్మికులకు పని ఒత్తిడి పెరిగిందని రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తుందన్నారు. ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు.పని గంటల పెంపు విధానానికి వ్యతిరేకంగా నిరుద్యోగులు కార్మికులతో కలిసి పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు షేక్. సిలార్ మసూద్, మున్సిపల్



నరసరావుపేటలో మాట్లాడుతున్న ఎస్.ఆంజనేయులు నాయక్

వర్కర్స్ యూనియన్ నాయకులు జీవరత్నం, విజయలక్ష్మి, సోమశేఖర్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కొమ్ముల సురేష్, కోటిరెడ్డి, మస్తాన్ వలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

సమ్మెను జయ ప్రదం చేయండని కార్మిక కర్షక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పిలుపు నిచ్చారు. స్థానిక పైనార్టీ సెం టర్లో గల సిపిఐ కార్యాలయంలో కార్మిక కర్షక సంఘాల అధ్యక్షులు అధ్యక్షులు తాళ్లూరి బాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీ యూసీ ఏరియా సమితి కార్యదర్శి వరహాలరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

జులై 9 వ తేదీ సార్వత్రిక సమ్మెలో పిడుగురాళ్ల సివిల్ సప్లై వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం సివిల్ సప్లై గూడెం ఇన్చార్జి షేక్ ఆసిఫ్ కి సమస్యల తోటి సమ్మె నోటీస్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలి వర్కర్స్ కు పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచడంలో ప్రభుత్వం మీన మీషాలు లెక్కిస్తుందని , హమాలీలకు చాలామందికి తల్లికి వందనం అమలు కావడం లేదని,మంచినీళ్లు సౌకర్యం,మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు లేక వర్షాకాలం,ఎండాకాలం ఇబ్బందులు పడుతున్నారని, లేబర్ కోడ్స వెంటనే రద్దు చేయాలని ,కార్మిక చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని, జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో సివిల్ సప్లై ముఠా కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై వర్కర్స్ సంపతి వెంకటకష్ణ, తుమ్మ వెంకయ్య, నాగేశ్వరరావు ,శేషారావు, మద్దిరాల సైదులు, అంకారావు, రాజా తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో మాట్లాడుతున్న నాయకులు బాబు ప్రసాద్

స్మార్ట్ మీటర్లు వద్దంటూ సిఐటియు ప్రచారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్మార్ట్ మీటర్ల బిగించడానికి వస్తే అడ్డుకోవాలని తెనాలి సుల్తానాబాద్, సుందరయ్య నగర్‌లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ప్రజలకు షాక్ కొట్టే అదాని స్మార్ట్ మీటర్లు వద్దని చెప్పాలని ప్రజలను కోరారు. స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రజా సమ్మతి తీసుకోవలసి ఉండగా బలవంతంగా మీటర్లు మార్చే ప్రయత్నాలను తిప్పి కొట్టాలన్నారు. ప్రస్తుతానికి బిగించబోయే స్మార్ట్ మీటర్లు రిమోట్ కంట్రోల్ ద్వారా ఆపరేట్ చేయవచ్చని తెలిపారు. వైర్లెస్ విధానం ద్వారా మీటర్ అనుసంధానం చేయబడి ఉంటుందన్నారు. ఆటోమేటిక్ మీటర్ రీడింగ్ (ఎ.ఎం.ఆర్) విధానం ద్వారా ఏ సమయానికి ఎంత విద్యుత్ వాడుకున్నామో కొత్త మీటర్లు తెలియజేస్తాయన్నారు. వైసిపి, టిడిపి ల మధ్య పచ్చి గడ్డి వేస్తే మండే విధంగా రెండు పార్టీలు ఆదానికి విద్యుత్ సంస్థలను అప్పగించడానికి పోటీపడుతున్నట్లు సిఐటి నాయకులు శెట్టి ఏసేబు అన్నారు. కార్యక్రమంలో వి బాబురావు, యు బుజ్జి, శెట్టి పౌలు, పి మణి, వి సూరిబాబు, ఎస్ బాలస్వామి, మేరి, శెట్టి సలోమి, ఎస్ సింధు, కె మరియమ్మ, ఎస్ అరుణ, ప్రమీల, పి జ్యోతి, కె లక్ష్మమ్మ పాల్గున్నారు.

210 వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఏ సిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 210 వ రోజుకు చేరు కున్నాయి. సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేములదుర్గారావు, కే. స్టీవెన్ ప్రారంభించారు, దీక్షలలో ఈసారమ్మ, డీ సువర్ణకుమారి, డీ రమణమ్మ, ఉప్పు కాసమ్మ, మొలక శారద లు కూర్చున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు స్టీవెన్ మాట్లాడుతూ కార్మికుల సమస్యను మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, సి హెచ్ పిచ్చయ్య,డీ నాగేశ్వరరావు, ఎం గురవయ్య, వై సాంబశివరావు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు కొమ్మరెడ్డి కిరణ్ వితరణ

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని చిర్రావురు గ్రామంలోని టీడీపీ కార్యకర్త కొంకా రామారావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ టీడీపీ తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి కిరణ్ తన వంతుగా తన సొంత నిధులతో ఆర్థిక సహాయంగా రూ. 20వేలు మంగళవారం బాధితులు ఇంటి వద్దకు వెళ్లి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మంగళగిరి ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటారని తెలిపారు. చిర్రావురు గ్రామం టీడీపీ అధ్యక్షుడు కాసరగడ్డ శ్రీనివాసరావు, టీడీపీ నేతలు నల్లిబొయిన శ్రీనివాస రావు, పిల్లి రమేష్, జెట్టి రవీంద్ర, నల్లబ్బాయి, ఏసుబాబు, సింగయ్యతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి- తాడేపల్లి

ఏపీఎంఎస్ సీడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు జనసేన పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం తాడేపల్లి మహానాడు 22వ వార్డులో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంబటి తిరుపతిరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు లాంటివి అని వీటిని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తల్లికి వందనం లాంటి అద్భుతమైన కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలియ జ చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నందిగం సురేష్ విడుదల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ ఎంపి నందిగం సురేష్ గుంటూరు జైలు నుంచి మంగళవారం విడుదల అయ్యారు. పలు కేసుల్లో నిందితుడుగా ఉన్న ఆయనను రెండు నెలల క్రితం టిడిపి కార్యకర్త ఇసుకపల్లి రాజుపై దాడి కేసులో అరెస్టు అయి గుంటూరు జైలులో ఉన్నారు. ఈ కేసులో రెండు రోజుల క్రితం ఆయనకు బెయిల్ రావడంతో ఆయన విడుదల అయ్యారు. ఆయన్న కలిసేందుకు వైసిపి నాయకులు అంబటి రాంబాబు, నూరిఫాతిమా తదితరులు జైలు వద్దకు వచ్చారు.

కళ్లం ప్రొఫెసర్ నాగరాజుకు డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు



కళ్ళం ఇంజినీరింగ్ కాలేజి ప్రొఫెసర్ పోతుల నాగరాజుకు రాయలసీమ విశ్వవిద్యాలయం పిహెచ్‌డి పట్టా అందించిందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర రెడ్డి తెలిపారు. ఈ రీసెర్చ్ డిగ్రీ ' ఏ స్టడీ ఆన్ ది పోర్ట్రేల్ ఆఫ్ దళిత్స్ స్ట్రగుల్ ఇన్ సెలెక్టెడ్ దళిత్ షార్ట్ ఫిక్షన్' అనే అంశంపై నాగరాజు పరిశోధన చేశారని, రాయలసీమ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ వి.వేంకటబస వరావు సంచాలకులుగా వ్యవహరించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్ బి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజుకు కళాశాల హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు, కెరీర్ గైడెన్స్ విభాగాధిపతి డాక్టర్ పి.ఎల్.మాధవరావు, అధ్యాపకులు అభినందించారు.

ఏపీ పీసెట్-2025 ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

1419 మంది ఉత్తీర్ణత

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆంధ్రరాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వ్యాయామ కళాశాలల్లోని బీపీఈడి,డిపిఈడి కోర్సుల్లో ప్రవేశానికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గత నెల 23 నుంచి 26 వరకు నిర్వహించిన ఏపీపీసెట్-2025 ప్రవేశ పరీక్ష ఫలితాలను ఏఎన్యూ ఉపకులపతి, పీసెట్ చైర్మన్ ఆచార్య కె.గంగాధరరావు మంగళవారం విడుదల చేశారు. పరీక్షలకు హాజరైన 1502 మందిలో 1419 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో పురుషులు 1009, మహిళలు 410 మంది వ్యాయామ కోర్సుల్లో ప్రవేశానికి అర్హత సాధించారు. ప్రాంతాల వారీగా ఏయూ పరిధిలో 921 మంది, ఎస్వీయూ పరిధిలో 463 మంది, ఇతర రాష్ట్రాల నుంచి 35 మంది అర్హత సాధించారని పీసెట్ కన్వీనర్ డాక్టర్ పాల్ కుమార్ తెలిపారు. అలాగే రెండేళ్ల బిపిఈడి కోర్సులో 1202మంది,ెండేళ్ల డిపిఈడి కోర్సులో 217 ప్రవేశానికి ఉత్తీర్ణత సాధించారని వివరించారు. అభ్యర్థులు ప్రవేశ పరీక్ష ఫలితాలను సెట్స్ డాట్ ఏపీఎస్ సిహెచ్ఈడాట్ ఏపీడాట్ జివోవిడాట్ ఇన్ అంతర్జాలం నుంచి తెలుసుకోవచ్చని ఆయన సూచించారు.ఫలితాలు విడుదల కార్యక్రమంలో తాత్కాలిక రెక్టార్ ఆచార్య కె. రత్నషీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, కన్వీనర్ డాక్టర్ పాల్ కుమార్, డాక్టర్ జాన్సన్, దూరవిద్య సంచాలకులు ఆచార్య వెంకటేశ్వర్లు,డాక్టర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎపి ఫిషరీస్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ మధ్య ఒప్పందం

ప్రజాశక్తి-గుంటూరు



ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న బి.రాజశేఖర్, వర్సిటీ రిజిస్ట్రార్ పిఎంవి రావు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ(ఏపీఎఎ.యూ)ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. విజయవాడలోని యూనివర్సిటీలో మంగళవారం స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్‌తో విజ్ఞాన్స్ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావూ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఈ ఒప్పందం వలన జలజీవుల ఆరోగ్యం, డయగ్నొస్టిక్స్‌లో ఇరువురం కలిసి భాగస్వామ్య పరిశోధన చేస్తామన్నారు. విద్యార్థులు, పరిశోధకులు ఆక్వా రైతులకు సాంకేతిక శిక్షణ కూడా అందిస్తామన్నారు. అలాగే అధ్యాపకులు, సిబ్బంది మార్పిడి (బోధన, వర్క్‌షాప్‌లు), ప్రయోగశాల వనరుల వినియోగం, వివిధ నిపుణుల సేవలు అందిస్తామన్నారు. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ప్రాజెక్టుల కోసం సంయుక్తంగా ప్రతిపాదనలు తయారుచేస్తామన్నారు.స్పెషల్ చీఫ్ సెక్రటరీ బీ.రాజశేఖర్ మాట్లాడుతూ అధ్యాపకులను, విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదునివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ (ఏపీఎఫ్‌యూ) స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ టీ.సుగుణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌గా ఆచార్య లింగరాజు

ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల తాత్కాలిక నూతన ప్రిన్సిపాల్‌గా ఆచార్య చేబ్రోలు లింగరాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత ఏఎన్యూ ఉపకులపతి ఆచార్య గంగాధరరావు నుంచి ఆచార్య లింగరాజు ప్రిన్సిపాల్ నియామక పత్రాన్ని అందుకున్న వెంటనే బాధ్యతలు స్వీకరించడం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రిన్సిపాల్ ఆచార్య లింగరాజు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మెండుగా ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. కళాలలో పనిచేస్తున్న అందరి ఉద్యోగుల సహకారంతో విద్యార్థుల ఉన్నతికి బాటలు వేస్తామని వివరించారు. తనపై నమ్మకంతో ప్రిన్సిపాల్ బాధ్యతలు అప్పగించిన ఏఎన్యూ ఉపకులపతి ఆచార్య కే.గంగాధర్రావు, రెక్టార్ ఆచార్య కే.రత్నషీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంకు కతజ్ఞతలు తెలిపారు. ఏఎన్యూ ఉపకులపతి ఆచార్య గంగాధర రావు,రెక్టార్ ఆచార్య రత్నషీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, ఓఎస్డి ఆచార్య రవికుమార్, పీజీ ప్రవేశాల సంచాలకులు ఆచార్య పి.బ్రహ్మాజీరావు, తదితరులు నూతన ప్రిన్సిపాల్‌కు అభినందన తెలిపారు.



బండిని అందచేస్తున్న కలెక్టర్

చిన్నారి కోర్కెను తీర్చిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ప్రభుత్వ వైద్యశాల ఎదుట టిఫిన్ బండి పెట్టుకోవటానికి అలవాల రాధికకు గివింగ్ బ్యాక్ టూ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కలెక్టర్ చేతులమీదుగా టిఫిన్ బండి అందచేశారు. తమ కుటుంబానికి జీవనాధారమైన టిఫిన్ బండిని జీయంసీ అధికారులు తొలగించారని , టిఫిన్ బండి పెట్టుకోవడానికి అవకాశం కల్పించాలని కోరుతూ స్థానిక వెంకట్రావుపేటకు చెందిన రాధిక కుమారుడు ఆలవాల యశ్వంత్ అనే బాలుడు సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు అర్జీ ఇచ్చిన విషయం విదితమే. కలెక్టర్ ఆదేశాల మేరకు స్పందించిన నగర కమిషనర్ పులి శ్రీనివాసులు జీజీహెచ్ ఎదురు టిఫిన్ బండి పెట్టుకోవడానికి స్థలం కేటాయించారు. ఈ క్రమంలోనే రాధికకు గివింగ్ బ్యాక్ టూ సొసైటీ స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిధులు రాధికకు కొత్త బండిని అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిధుల్ని అభినందించారు.

ఇసుకను డంపింగ్ యార్డులలో నిల్వ చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

వర్షకాలం నేపథ్యంలో నిర్మాణ అవసరాలకు అనుగుణంగా ఇసుకను ముందస్తుగానే డంపింగ్ యార్డులలో నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశిత నిబంధనల ప్రకారమే ఇసుక తవ్వకాలు, అమ్మకాలు జరిగేలా నిరంతరం పర్యవేక్షించేందుకు రెవెన్యూ అధికారులను సంబంధిత తహశీల్దార్లను సమన్వయం చేసుకొంటూ మైనింగ్ శాఖ అధికారులు నియమించాలన్నారు. ఇసుక అమ్మకాలు జరిగే ప్రాంతాల వద్ద ధరలు తెలియచేసే బోర్డులు, సీసీ టీవీలు, ఏర్పాటు చేయాలని, సంబంధిత తహశీల్దార్లు తనిఖీలు చేసి నివేదిక అందించాలన్నారు. ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటరు నివేదిక ప్రకారం జిల్లాలో 2021-2024 లో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక త్రవ్వకాలు జరిపిన ఏజెన్సీలకు నోటీసులు ఇవ్వాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న స్టాక్ పాయింట్లు ప్రధాన రహదారులకు సమీపంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాక్ పాయింట్‌ల నుంచి వసూలు చేసేందుకు నిర్దేశించిన రవాణా చార్జీలపై ఇసుక వినియోగదారుల నుంచి అభిప్రాయాలు సేకరించాలన్నారు. రిజర్వాయర్‌లో ఇసుక పూడికతీతకు సంబంధించి ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల సరిహద్దు ప్రకారం ప్యాకేజీలను సిద్ధం చేసి టెండర్లు పిలవటానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ ఖాజావలి, జిల్లా మైన్స్ జియాలజీ అధికారి డి.శ్రీవెంకటసాయి, తెనాలి ఆర్‌టిఓ శ్రీహరి, జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డీడీ వందనం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో వైద్యులకు సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్స్‌డే సందర్భంగా మంగళవారం పలువురు వైద్యులను ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ సన్మానించారు. 50 మంది వైద్య సిబ్బందికి నోబెల్ వైద్య పురస్కారము ఉత్తమ వైద్య పురస్కారములను ఆయన అందచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో నిత్యం ఎంతో రద్దీగా ఉంటూ వారికి బయట అవకాశం ఉన్నా కూడాను ఈ ఆసుపత్రిలో సేవ చేయడానికి పూనుకొని ఇక్కడే సేవ చేస్తూ ఆర్నిసలు కష్టపడుతూ రోగుల యోగక్షేమాలను చూసుకునే వైద్యులు దైవం తర్వాత స్థానంలో ఉన్నారని డాక్టర్ల యొక్క సేవలు ఎనలేనియమని పేర్కొన్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ హాస్పిటల్ యొక్క రూపురేఖలను మారుస్తూ ఆసుపత్రి అభివద్ధి ధ్యేయంగా అందరితో కలిసి పనిచేస్తున్నారని ప్రశంసించారు. హెచ్ డి ఎస్ సభ్యులు డాక్టర్



శనక్కాయల ఉమా శంకర్ , కార్పొరేటర్ పోతురాజు సమత, నాట్కో కోఆర్డినేటర్ వై అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య వృత్తితో ఆత్మ సంతృప్తి

ప్రజాశక్తి-గుంటూరు

వైద్యవృత్తిద్వారా లభించే సంతృప్తి ఎంతో ఆనందాన్ని ఇస్తుందని జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్, సైకియాట్రి ప్రొఫెసర్ అండ్ హెచ్‌ఓడి డాక్టర్ ఎన్.ఉమాజ్యోతి అన్నారు. మంగళవారం బిసి రాయ్ జయంతి సందర్భంగా భాష్యం మెయిన్ క్యాంపస్‌లో భాష్యం మెడెక్స్, మెడీఎయిమ్స్ క్యాంపస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ డాక్టర్స్‌డే వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాజ్యోతి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో డ్రగ్స్, మద్యపానం, దూమపానం వంటి వాటికి ప్రాధాన్యత ఇస్తున్నారని దీని వల్ల యువత తప్పుదోవ పట్టే అవకాశం ఉందని చెప్పారు. జీవితాన్ని సానుకూల ధృక్పదంతో చూడడాన్ని విద్యార్థులు అలవాటు చేసుకోవాలన్నారు. జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్, ఈఎన్‌టి ప్రొఫెసర్ డాక్టర్ యు.శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ ఉత్తమ వైద్యులే కాక, విలువలతో కూడిన రాజకీయవేత్త అని కొనియాడారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఉమాజ్యోతి

ఆయన స్ఫూర్తితో వైద్య విద్యార్థులు లక్ష్య సాధనలో ఉన్నత విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మచిలీపట్నం జిజిహెచ్ న్యూరాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గాజుల రామకృష్ణ, భాష్యం చైర్మన్ భాష్యం రామకృష్ణ ప్రసంగించారు.కార్యక్రమంలో మెడెక్స్ ప్రిన్సిపాల్ హరిబాబు, భాష్యం విద్యాసంస్థల ముఖ్య సలహాదారు మైఖేల్‌రాజు, డాక్టర్ సిహెచ్.భార్గవి, డాక్టర్ కె.మానస, డాక్టర్ శివకైలాష్, డాక్టర్ గో పినాద్, మంగళగిరి ఎయిమ్స్ విద్యార్థి జి.శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

కొరటాల స్ఫూర్తితో ఉద్యమాలు : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

కొరటాల సత్యనారాయణ స్ఫూర్తితో మతోన్మాద, కార్పోరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. మంగళవారం బ్రాడీపేటలోని సిపియం కార్యాలయంలో కొరటాల సత్యనారయణ 19వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా వై.నేతాజీ మాట్లాడుతూ కొరటాల విద్యార్థి ఉద్యమం నుండి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగి రేపల్లె తాలుకా సిపియం కార్యదర్శిగా, జిల్లా, రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారన్నారు. ఎమ్మెల్యేగా అన్ని వర్గాల ప్రజల సమస్యలను చట్ట సభల్లో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నేటి తరం పట్టుదలతో కషి చేయాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ కొరటాల సత్యనారాయణ వ్యవసాయ కార్మికులు, రైతులు, చేనేత కార్మికుల సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి అనేక ఉద్యమాలు పోరాటాలు నడిపారన్నారు. రేపల్లె ప్రాంతంలో లంక భూములు పేదలకు చెందాలని, వారికి వ్యక్తిగత పట్టాలు మంజూరు చేయాలని అనేక పోరాటాలు చేసి విజయం సాధించారన్నారు. సాగర్ ఆయకట్టు రైతుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేశారన్నారు. ప్రజాశక్తి సాహితీ సంస్థ చైర్మన్‌గా సంస్థ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సిపియం నగర కార్యదర్శి ఎన్.నళినీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఈమని అప్పారావు, నాయకులు



మాట్లాడుతున్న వై నేతాజీ

కె.నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, వై.కృష్ణకాంత్, ఎస్ పద్మ, కె.శ్రీనివాస్, కళ్యాణి, వెంకటరావు, నికల్సన్, సాంబశివరావు, కృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ఉన్నత విలువలు కలిగిన గొప్ప మానవతా వాది కొరటాల అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు అన్నారు. ఎం టి ఎం సీ పరిధిలోని వడ్డేశ్వరం కేబి భవన్ లో సిపిఎం సీనియర్ నాయకులు కొరటాల సత్యనారాయణ 19వ వర్ధంతి కార్యక్రమం రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగింది. ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, రైతు సంఘం నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ముందుగా కొరటాల చిత్రపటానికి ఏపీ రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై కేశవరావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం తాడేపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు మోదుగుల శ్రీనివాసరెడ్డి, కాజా వెంకటేశ్వరరావు, దొంతి రెడ్డి వెంకటరెడ్డి, దొంతి రెడ్డి విజయభాస్కర రెడ్డి, ఏపీ గౌడ్ సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, గుంపెన వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.